TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...


నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 265 | శుక్రవారం ,మే 30 ,2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5



# దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదు: రేవంత్

- భారత్ సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందని ప్రశంస.
- ఆపరేషన్ సిందూర్‌కు రాజకీయాలకు అతీతంగా మద్దతిచ్చినట్లు తెలిపారు.
- మేడ్చల్ బాచుపల్లిలో కాంగ్రెస్ నిర్వహించిన జైహింద్ ర్యాలీలో పాల్గొన్న రేవంత్.
- పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలంటూ మోదీకి మద్దతు ప్రకటించినట్లు పేర్కొన్నారు.
- నాలుగు రోజుల యుద్ధం తర్వాత ఎందుకు ఆపారో స్పష్టత లేదన్నారు.
- అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ యుద్ధం తానే ఆపినట్టు ప్రకటించడాన్ని గుర్తు చేశారు.
- యుద్ధం ఆపే విషయంపై ప్రధాని మోదీ అఖిలపక్షంతో చర్చించలేదని విమర్శ.
- గల్వాన్ ఘటనలో భారత కర్నల్ సంతోష్ మరణించినప్పుడు సమాధానం ఇవ్వలేకపోయామని వ్యాఖ్య.
- గతంలో ఇందిరాగాంధీ చైనాను, పాకిస్థాన్‌ను ఎదుర్కొన్న ధైర్యాన్ని ఉదహరించారు.
- 1971 యుద్ధంలో అమెరికా ఒత్తిడిని త్రోసికొట్టి పాక్‌ను ఓడించిన ఘనత ఇందిరాగాంధీదని కొనియాడారు.



మేడ్చల్:
దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారత్ సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆపరేషన్ సిందూర్‌కు మద్దతిచ్చినట్లు తెలిపారు. ఏఐసీసీ ఆదేశం మేరకు మేడ్చల్‌లోని బాచుపల్లిలో కాంగ్రెస్ 'జైహింద్ ర్యాలీ' నిర్వహించింది. వీఎన్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకు సాగిన ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడారు.“ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా నెక్లెస్ రోడ్డులో ర్యాలీ చేశాం. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలని మోదీకి మద్దతు తెలిపాం. 4 రోజుల యుద్ధం తర్వాత ఏం జరిగిందో తెలియదు. కానీ, యుద్ధం ఆపేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం తానే ఆపానని ప్రకటించారు. యుద్ధానికి మద్దతివ్వాలని అఖిలపక్షం నిర్వహించిన ప్రధాని మోదీ.. యుద్ధం ఆపే విషయంలో ఎందుకు చర్చించలేదు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తాడు. గతంలో ఇందిరాగాంధీ చైనాను మోకాళ్లపై కూర్చోబెట్టారు. గల్వాన్ ఘటనలో మన కర్నల్ సంతోష్‌ను పొట్టన పెట్టుకుంటే ఏమీ చేయలేకపోయాం. 1971లో అమెరికా అండతో పాకిస్థాన్ మనపై యుద్ధానికి వచ్చింది. యుద్ధం ఆపాలని అప్పటి అమెరికా అధ్యక్షుడు... ఇందిరాగాంధీని బెదిరించారు. కానీ, ఆమె బెదిరింపులకు లొంగలేదు. పాక్‌ను ఓడించి.. ఆ దేశాన్నే రెండు ముక్కలు చేశారు” అని రేవంత్ అన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లపై మంత్రి పొంగులేటి ఆగ్రహం




హైదరాబాద్:
ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అనుమతుల మంజూరులో నిర్లక్ష్యం తగదన్నారు. జూన్ 6లోపు లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాతో ప్రొసీడింగ్స్ కాపీలను అందించాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. వీటి నియంత్రణకు పోలీస్, వ్యవసాయ శాఖ సమన్వయంతో పని చేయాలన్నారు.

## కవితలో ఇంత ఆవేదన ఉందనుకోలేదు.. త్వరలోనే ఆమెను కలుస్తా



హైదరాబాద్:
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పందించారు. కవితలో ఇంత ఆవేదనతో ఉంది అనే విషయం ఈ రోజే తెలిసింది. కవిత వ్యాఖ్యలపై పార్టీలో చర్చ జరుగుతుంది. కవితతో మాట్లాడే ప్రయత్నం చేస్తా. కవిత సమస్యపై పార్టీలో తొందరలోనే కొలిక్కి వస్తుందని అనుకుంటున్నా.

2 లో



2 లో

## కవిత ఏం మాట్లాడిందో తెలీదు- సబితా

హైదరాబాద్ డెస్క్:
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను వ్యతిరేకించడం లేదు. విధాన పరమైన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నాం. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రూ.80 కోట్లని ఒకసారి.. మరోసారి 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అన్నారు. ఇప్పుడేమో రూ. 200 కోట్లకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అంటున్నారు. ఇలా ఎందుకు అంచనాలు పెంచుతున్నారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి ఎంత ఖర్చు పెడుతున్నారో చెప్పండి” అంటూ సబితా ప్రశ్నించారు.

## ముదిరి పాకాన పడ్డ కెసిఆర్ కుటుంబ రాజకీయాలు

- కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ తుఫాన్
- బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు
- తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్
- కొందరు నేతలు పనిగట్టుకుని విమర్శలు
- కెసిఆర్ మాత్రమే మా నాయకుడు
- ఆయనను నడిపించే మొగోళ్లా మీరు
- కెసిఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం
- కెసిఆర్‌కు నోటీసులు వచ్చినా స్పందించని నేతలు
- కావాలనే నిజామబాద్‌లో నన్ను ఓడించారు
- నా జోలికి వస్తే...నేనసలే మంచిదాన్ని కాదు
- కెటిఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత






2 లో

## భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు: ఈటల


- తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు.
- భాజపా స్టేట్ ఫైట్ చేస్తుంది కానీ స్ట్రీట్ ఫైట్ చేయదుబీ నీచ రాజకీయాలు భాజపాకు అలవాటు కాదు.
- కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు, తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మళ్లీ మోసపడ్డారు.



హైదరాబాద్:
తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుందని ప్రజలు భావిస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు.

2లో..

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు



- ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు
- నేరాలుచేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి

హైదరాబాద్,మే29:
హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజేరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు- వెల్లడించారు.

2లో..

## ప్యాకేజీ లభిస్తే..బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం

- ఇలాంటి రాజకీయాలతోనే బిజెపి నష్టపోతోంది
- లేకుంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చేది
- కవిత వ్యాఖ్యల నేపథ్యంలో రాజాసింగ్ సంచలన కామెంట్స్



హైదరాబాద్,మే29:
తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే.. ఆమె తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు అడ్డుగా ఉన్న తనను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. అయితే.. కవిత కామెంట్లపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ది రికార్డు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నానంటూ తెలిపారు. బీజేపీకి చెందిన కొంతమంది నేతలు పెద్ద ప్యాకేజీ లభిస్తే బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారని వ్యాఖ్యానించారు.

2లో..

# సంపాదకీయం

## పాశ్చాత్య దేశాల 'ప్రాయశ్చిత్తం'

గాజాలో కళ్లముందు 19 నెలలుగా మారణహోమం సాగుతున్నా గుడ్లప్పగించి చూసిన పాశ్చాత్య దేశాలు ఇప్పటికి తెలివి తెచ్చుకున్నాయి. ఇజ్రాయెల్ సాగిస్తున్న ఊచకోత 'నైతికంగా సమర్థించ లేనిది, పూర్తిగా అసమతౌల్యమైనద'ంటూ కొత్త రాగం అందుకున్నాయి. మొదట బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు ఇజ్రాయెల్ తీరును వ్యతిరేకిస్తూ ప్రకటన చేయగా, కాస్త ఆలస్యంగా అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ), జర్మనీ శ్రుతి కలపడం కొత్త పరిణామం.ఇన్నాళ్ల పాపానికిది ప్రాయశ్చిత్తం అనుకోవచ్చా? అనుమానమే. గాజాలో ఏణ్ణర్థం నుంచి అదే పనిగా బాంబుల వర్షం కురి పిస్తూ వేలాదిమంది ప్రజలనూ... వారికి తిండి నీళ్లూ ఇచ్చేందుకూ, చికిత్స అందించేందుకూ వచ్చినవారిని సైతం హతమారుస్తుంటే ఈ దేశాల్లో ఎవరికీ నోరు పెగల్లేదు. ఇప్పటికీ వాటి వైఖరి పెద్దగా మారినట్టు కాదు. ఎందుకంటే... ఊచకోత సమర్థనీయం కాదంటూనే ఆత్మరక్షణ చేసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉన్నదని ఎప్పటిలా మర్కట తర్కానికి దిగుతున్నాయి. 2023 అక్టోబర్ 7న పాలస్తీనాపై ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది మొదలు పాశ్చాత్య దేశాలు ఈ వాదనే చేస్తున్నాయి. హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి 1,200 మంది ఇజ్రాయెల్ పౌరుల్ని కాల్చిచంపి, 251 మందిని అపహరించుకు వెళ్లినప్పటి నుంచీ ఇజ్రాయెల్ ప్రతీకారం మొదలైంది. ఆత్మరక్షణ చేసుకునే హక్కు ప్రతి దేశానికీ వుంటుంది. కానీ దానికుండే పరిమితి మాటే మిటి? ఎన్ని నెలలపాటు బాంబుల వర్షం కురిపిస్తే... ఎన్ని వేలమందిని చంపితే ఆత్మరక్షణ చేకూరు తుంది? 2,000 పౌండ్ల (907 కిలోల) బంకర్ బస్టర్ బాంబులు ఒక చిన్న ప్రాంతమైన గాజాపై ప్రయోగిస్తుంటే, ఆ దాడుల్లో వేలాదిమంది అమాయక పౌరులూ, ముఖ్యంగా పిల్లలూ, స్త్రీలూ చని పోతుంటే ఎవరూ మాట్లాడలేదు. ఇజ్రాయెల్ దళాలు మూడు నెలలుగా గాజాను పూర్తిగా దిగ్బంధించి అక్కడికి అంతర్జాతీయ సహాయ బృందాలు అడుగుపెట్టకుండా పహారా కాస్తున్నాయి. తామే ఆ సాయాన్ని అందిస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. అదెంత బూటకమో తరచూ మీడియాలో వస్తున్న కథనాలే చెబుతున్నాయి. రోజుల తరబడి ఆహారం, మంచినీరూ లభించక వేలాదిమంది మృత్యుముఖంలో వున్నారని ఆ కథనాలు వివరిస్తున్నాయి.ఆకలికి తాళలేక వాహ నాల వెంబడి పరుగులు తీస్తున్నవారిని కూడా నిర్దాక్షిణ్యంగా కాల్చిచంపిన ఉదంతాలు వెలుగులో కొచ్చాయి. చివరకు అమెరికా%-%ఇజ్రాయెల్ సహాయ బృందాలను పర్యవేక్షించే చీఫ్ జేక్ ఉడ్ ఆ బాధ్య తల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ బృందాల సాయమంతా కూడా ఇజ్రాయెల్ అధీనంలోని దక్షిణ గాజాలో నాలుగు శిబిరాల ద్వారా మాత్రమే అందుతోంది. సాయం కావాల్సిన వాళ్లు కిలోమీటర్ల దూరం నడిచిపోవాల్సి వస్తోంది. ఉత్తర గాజాకు ఆ మాత్రం సాయం కూడా లేదు.నదురూ బెదురూ లేకుండా ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండపై సంపన్న రాజ్యాలు ఇప్పుడే ఎందుకు మాట్లాడుతున్నాయి? ఒక నెత్తుటి హోమానికి తాము మౌన సాక్షులుగా మిగిలిపోయా మన్న నింద పడకూడదని, తమ చేతులు కూడా నెత్తుట తడిశాయని చరిత్రలో నమోదు కారాదని అవి తహతహలాడుతున్నాయి. ఈ దేశాలన్నీ ఇజ్రాయెల్‌కు ఎడాపెడా సైనిక సామగ్రి తరలించినవే. కోట్లాది డాలర్లు కుమ్మరించినవే. భద్రతా మండలిలో దాన్ని సమర్థించినవే. ఇప్పుడు బ్రిటన్ ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధిస్తామని ప్రకటించింది. కొనసాగుతున్న వాణిజ్య చర్చలను నిలుపుదల చేసింది. పాలస్తీనా ఏర్పాటు అంశంపై వచ్చే నెలలో సౌదీ అరేబియాతో కలిసి సదస్సు నిర్వహించ నున్నట్టు ఫ్రాన్స్ ప్రకటించింది. ఇవి నిజానికి కంటి తుడుపు చర్యలు. కానీ ఈమాత్రం చర్యలు కూడా సమ్మతం కాదంటోంది ఇజ్రాయెల్. బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు పరోక్షంగా హమాస్ బలపడేందుకు దోహదపడుతున్నాయని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఆరోపించారు. ఇప్పటికి 594 రోజులుగా ఏకపక్షంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న నరమేధానికి ఇంతవరకూ 61,700 మంది మరణించగా, అందులో 20,000 మంది పసివాళ్లని అంచనా వేస్తున్నారు. శిథిలాల కింద కన్నుమూసిన వారెందరో ఇంకా తెలియలేదు. వేలాదిమంది పిల్లలు అనాథలుగా మిగిలిపోగా, మరిన్ని వేలమంది పిల్లలు కాళ్లూ చేతులూ పోగొట్టుకుని వైద్యసాయం సక్రమంగా అందక రోదిస్తున్నారు.ఈ మారణహోమానికి ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. రోజుల తరబడి ధర్నాలు సాగాయి. పాశ్చాత్య దేశాల్లో పాలస్తీనా ప్రధాన చర్చనీయాంశమైంది. కానీ ఇవేవీ ఇజ్రా యెల్‌నుగానీ, దానికి అండగా వుంటున్న సంపన్న రాజ్యాల పోకడలనుగానీ మార్చలేకపోయాయి. ఇజ్రాయెల్ వాణిజ్యంలో మూడోవంతు వాటా యూరప్ దేశాలదే. ఆ దేశాలు తల్చుకుంటే, చిత్త శుద్ధితో ఆంక్షలు అమలు చేస్తే ఇజ్రాయెల్ మనుగడ ఇబ్బందుల్లో పడుతుంది. మొదటి నుంచీ అండగా ఉంటున్న అమెరికా ఆ దేశాలతో చేతులు కలిపితే దాని పరిస్థితి మరింత దిగజారుతుంది. కనీసం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఆదేశాలను పాటిస్తే ఇజ్రాయెల్‌కు ఊపిరాడదు. కానీ అవి నిజంగా అంత పని చేస్తాయా? అసలు ఇజ్రాయెల్‌లోనే నెతన్యాహూపై తీవ్ర వ్యతిరేకత బయల్దేరింది. ఇప్పుడు ఆయన్ను సమర్థించేవారు 25 శాతం మించరని చెబుతున్నారు. ఇజ్రాయెల్‌ను ఏమాత్రం తక్కువ చేసినా అది ఇరాన్‌కు బలం చేకూరుస్తుందన్న భయం పాశ్చాత్య దేశాలకుంది.ఆ దేశాల్లో రెండో ప్రపంచ యుద్ధానంతర రాజకీయాలన్నీ ఇజ్రాయెల్‌తో ముడిపడి వున్నాయి. దాన్ని తెంచుకోవటమంటే ఒక కొత్త ఒరవడికి తెరతీయడమే. అంత సాహసం చేయలేక కంటితుడుపు చర్యలు ప్రకటించాయి. కానీ ఇప్పటికే సమయం మించిందని ఆ దేశాలు గ్రహిస్తే మంచిది.

## భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు: ఈటల రాజేందర్

మొదటిపేజీ తరువాయి

భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. "భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోంది. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలి. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతా" అని ఈటల తెలిపారు."భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా?" అని ఈటల ప్రశ్నించారు.

# ముదిరి పాకాన పడ్డ కెసిఆర్ కుటుంబ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మే29**

కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది.గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తు న్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు.బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు..అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్ట్‌లతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101 శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఉంటే బీజేపీలో కలపడం కుదరదని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై, తన రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న కుట్రలపై స్పష్టంగా మాట్లాడారు. బీఆర్ఎస్‌లోనే ఉన్న కొందరు కోవర్టులు నన్ను ఓడించేందుకు ప్రయత్నించారని, పేయిడ్ న్యూస్‌లు వేసి, లేఖల్ని లీక్ చేసి, బీజేపీలోకి బీఆర్ఎస్‌ను కలిపే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉండాలంటే ట్వీట్లు- చేయడం మాత్రమే కాదు, కార్యాచరణ చూపించాలి. పార్టీ నడిపించే సత్తా మీకు లేదని నన్ను తప్పుబడుతున్నవారు ముందుగా వాళ్లు ఏం చేశారో చెప్పాలని అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు.తమపై కుట్రలు జరుగుతున్నాయని, తనను బీఆర్ఎస్ నుంచి బయటకు నెట్టాలని ప్రయత్నాలు జరుగు తున్నాయని కవిత ఆరోపించారు. నాకు ఒక్క నాయకుడు మాత్రమే ఉన్నాడు..ఆయన కేసీఆర్. కొత్త పార్టీలు ఎందుకు..ఉన్న బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను కాపాడితే చాలు. తెలంగాణ జాగృతి ద్వారా నేను పార్టీకి, రాష్ట్రానికి సేవ చేస్తున్నా,అని స్పష్టం చేశారు. నేను పదవులు అడిగినవాళ్లలోని కాదు. కేసీఆర్ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవిలో పని చేస్తున్నా. నా కడుపులో బిడ్డ ఉన్నప్పుడు కూడా తెలంగాణ కోసం పోరాడిన నేను.మామూలు నాయకురాలు కాదు. నాతో పెట్టుకుంటే తీపిగా ఉండదని ఇప్పటికైనా గ్రహించాలి,అంటూ కవిత మరోసారి వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ నేతలకు చెందిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలకు వెళ్ళింది ఎవరో అందరికీ తెలుసునంటూ పార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తన లేఖ లీక్ చేసిందెవరు తేల్చమంటే.. తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించారన్నారు. కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదానినని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తనకు రావని.. సూటిగా మాట్లాడుతానని కుండ బద్దలు కొట్టారు. సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానన్నారు. మావాళ్ళు కొందరు..సోషల్ మీడియాలో మహాభారతం క్యారెక్టర్లు వేస్తున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్థాయికి మించి ఊహించుకుంటు న్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వలనే సక్సెస్ అయిందని కొందరు ఊహించు కుంటున్నారన్నారు. కేసీఆర్‌ను మోసేంత పెద్ద వాళ్ళు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపీగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ఉండగా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఏమి చేసినా.. కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకింత అసహనాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు. ఏపీ చేపట్టనున్న బనకచర్ల ప్రాజక్టుతో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే తన నాయకుడని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప.. ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత పేర్కొన్నారు.

## కవిత ఏం మాట్లాడిందో తెలీదు- సబితా

మొదటిపేజీ తరువాయి

ఏడాది కాలంగా విద్యలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు?. ఎన్ని నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రణాళిక ఏంటో ప్రభుత్వం స్పష్టం చేయాలి. పెండింగ్ 8 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి. భవనాలు మాత్రమే కడితే సరిపోదు. సిలబస్‌లో ఏం మార్పు తెస్తున్నారు. ఆ స్కూళ్లలో ఎవరికి అడ్మిషన్స్ ఇస్తారు. సైనిక్, నవోదయ, మోడల్, మన ఊరూ-మన బడి, మండల స్థాయి స్కూళ్లను ఏం చేస్తారో ప్రభుత్వం చెప్పాలి...మా హయంలో ఉద్యోగాలే ఇవ్వలేదనీ రేవంత్ మాట్లాడుతున్నాడు. ఏడాదికి మీరు ఇస్తామన్న ఉద్యోగాలు ఇచ్చారా?. కుల వృత్తులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే బర్లు, గొర్లు పంచారు. రెసిడెన్షియల్ స్కూల్లో పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు." అంటూ సబితా మండిపడ్డారు.

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ లో జోనల్ సైబర్ సెల్స్ ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించు కుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నైజేరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు. బంగ్లాదేశ్ కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని.. ఈ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలిపారు. అడ్డుదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు- గుర్తించినట్లు- చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సమీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని.. ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్ లో సమీర్ తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి వస్తాయని తెలిపారు. అలాగే.. ఫోన్ టాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని సీవీ ఆనంద్ వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని..ప్రస్తుతానికి ఉన్న చర్యలు అన్ని హోల్డింగ్ లోకి వెళ్లిపోతాయన్నారు. కొత్త పాస్‌పోర్టు జారీ పక్రియ మొత్తం కూడా విదేశీ వ్యవహారాల శాఖ చూసుకుంటుందని.. పాస్‌పోర్టు ఎప్పుడు ఎలా జారీ చేస్తారనే విషయాన్ని తాము కూడా తెలుసుకోవాలన్నారు. ఇంటర్‌పోల్, డిస్పోర్ట్ ఇతర ఇతర చర్యలు అన్ని కూడా హోల్డింగ్ లోకి పోతాయని వెల్లడించారు.

## ప్యాకేజీ లభిస్తే..బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం

మొదటిపేజీ తరువాయి

ప్రతి ఎన్నికల్లో మా వాళ్లు కుమ్ముక్కై-పోతారు, అందుకోసమే బీజేపీకి ఎంతో నష్టం జరిగిందని రాజాసింగ్ అన్నారు. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయినది, ఎందుకు అనే విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చెబితే వారిని సస్పెండ్ చేస్తారు. అందుకే కార్యకర్తలు గానీ, నాయకులు గానీ పాపం నోరు మూసుకొని కూర్చుంటున్నారని ఆయన వాపోయారు. ఇదే సందర్భంగా బీఆర్ఎస్‌పై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు నిజమే అని అనుకుంటున్నాని అన్నారు. ఒకవేళ బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పోటీ చేయాలని అనుకుంటే ఎక్కడి నుంచి నిలబడాలి అనేది కూడా బీఆర్ఎస్ వాళ్లే డిసైడ్ చేస్తారన్నారు. గతంలో కూడా ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో తమ పార్టీ నేతలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. దీని వల్ల బీజేపీ చాలా నష్టపోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఈ విషయం తెలుసని.. అయినా ఎవరూ బయటపడరన్నారు. ఈ

విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకు వెళ్తే సస్పెండ్ చేస్తారనే భయంతో కార్యకర్తలు, అధికారులు నోరు మూసుకుని కూర్చున్నారంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ లేఖను విడుదల చేశారు. అయితే సొంత పార్టీపై విమర్శలు చేయడం రాజాసింగ్‌కు కొత్తేమీ కాదు. గతంలో కూడా బీజేపీపై పలు విమర్శలు చేశారు. పదేళ్ల పాటు- బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పూర్తి స్థాయిలో అధికారపార్టీకి తొత్తులుగా మారేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో చేతులు కలుపుతూ వారికి వంత పాడటం అనేది బీజేపీ రాష్ట్ర నాయకుల్లో కొంతమందికి అలావాటు- అయ్యిందని, పాత స్క్రాబ్‌ను తీసివేస్తే తప్ప పరిష్కారం లభించదంటూ గతంలో కూడా రాజాసింగ్ హాట్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

## కవితలో ఇంత ఆవేదన ఉందనుకోలేదు.. త్వరలోనే ఆమెను కలుస్తా

మొదటిపేజీ తరువాయి

చిట్ చాట్‌లో మాట్లాడిన దానికి పార్టీ ఎలా షోకాజ్ నోటీసులు ఎలా ఇస్తాము. టీడీపీ, కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి పనిచేశాం. .ఒక బీజేపీతోనే మేము కలిసి పనిచేయలేదు. రాజకీయాల్లో ప్రకంపనలు సహజం. చాలా పార్టీల్లో ఇలాంటి ప్రకంపనలు చూశాం. మా పార్టీ మొదటిది కాదు , చివరిది కాదు. పార్లమెంట్ లో కరుణానిధి, అళగిరి, కనిముళి ఫ్యామిలీ రాజకీయాలు చూశాం.
సమస్యలు త్వరలోనే ఖచ్చితంగా సద్దుమణుగుతాయి. ఒక్క బీజేపీతో మాత్రమే పని చేయలేదు. బీజేపీతో కలిసి పనిచేయాలనుకుంటే ఎప్పుడో పొత్తు పెట్టుకునేవాళ్ళం ' అని వ్యాఖ్యానించారు.

# జనాభా ప్రాతిపదికన మున్నూరుకాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి

**- సిఎం రేవంత్ రెడ్డికి జగిత్యాల జిల్లా మున్నూరుకాపు యువజన నేతల విజ్ఞప్తి**

**మెట్ పల్లి (మన వెలుగు) మే 29 :**
తెలంగాణలో అత్యధిక జనాభా కలిగి ఉండి, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే బలమైన శక్తిగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం విచారకరమనీ, కావున తక్షణమే మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని జగిత్యాల జిల్లా మున్నూరుకాపు యువజన నాయకులు సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మెట్ పల్లిలో గురువారంనాడు జిల్లా మున్నూరుకాపు యువజన నాయకులు విలేకరులతో మాట్లాడుతూ గతంలోని అన్ని ప్రభుత్వాలు మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు కల్పించాయనీ, ఈసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని వారు కోరారు. రాష్ట్ర మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు లేకపోవడం దురదృష్టకరమనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మున్నూరు కాపుల కృషి ఎంతో ఉందన్నారు. తెలంగాణ



రాష్ట్రంలోని బిసి జనాభాలో అత్యధిక శాతం మంది ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలనీ, నామినేటెడ్ పోస్టుల్లోనూ సముచిత స్థానం కల్పించి మున్నూరు కాపు సామాజిక వర్గానికి తగు న్యాయం చేకూర్చాలని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు యువజన నాయకులు సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా మున్నూరుకాపు యువత విభాగం జిల్లా అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, జిల్లా మున్నూరుకాపు యువజన నాయకులు బూరుగు గంగారెడ్డి పటేల్, బొడ్ల రాజేందర్, జెట్టి రూపేశ్ రాజు పటేల్, బొడ్ల రాహుల్, వొల్లాడపు లింబాద్రి, ఎశమేని గణేష్, కలాల రవి, వంగ రాజు, పుప్పాల రాజేందర్ పటేల్, బెజ్జంకి నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు కార్యాలయం నిజామాబాద్ లో కేటాయింపు పై సంబరాలు

**జగిత్యాల (మన వెలుగు) మే 29 :**
భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన సందర్భంగా గురువారం జగిత్యాల పట్టణంలోని స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద గౌరవనీయులు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి మరియు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ గారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుతో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి .ఈ సందర్భంగా మాట్లాడుతూ...జాతీయ పసుపు బోర్డు తెలంగాణ నిజామాబాడ్ లో ఏర్పాటు చేయడం కలలో కుడా జరగదని చెప్పారు.కేంద్ర కార్యాలయం ఏర్పాటు హర్షనీయం.అరవిందుడు భూతల్లికి దిద్దిన పసుపు తిలకం మోడీ ని ఒప్పించి మెప్పించి అయన చేతుల మీదుగా ప్రకటింపజేశారు. అసలైన పసుపు పండగ ఇది.ఐదు దశాబ్దాల కల పసుపు బోర్డు ఏర్పాటు, 30 ఏళ్లుగా దేశంలో ఎక్కడ ఏ బోర్డు ఏర్పాటు చేయలేదని పసుపు బోర్డు ఏర్పాటు తర్వాతనే మరో మూడు బోర్డులను ఏర్పాటు అయ్యాయని అన్నారు,



బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదివేల లో పసుపు బోర్డు కోసం ఏం చేశారో చెప్పాలన్నారు వ్యక్తిగత జీవితం పక్కన పెట్టి ఎంపీ నిజామాబాద్ ఎంపీ ధర్మదీర్ బోర్డు కోసం కృషి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రగిల్లా సత్యనారాయణ,జంబర్తి దివాకర్,కోడిపల్లి గోపాల్ రెడ్డి, ఆముదరాజు, సిరికొండ రాజన్న,సాంబరి కళావతి, దూరిశెట్టి మమత పట్టణ మండల అధ్యక్షులు మరియు జగిత్యాల జిల్లా పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓట్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు

**- సిపిఎం పార్టీ నాయకులు దండి రాములు**

**పినపాక (మన వెలుగు) మే 29 :**
అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామ పంచాయ తీలోని వీధిలైట్లు లేక ప్రజలు చీకటి పడితే బయటికి రాలేని దుస్థితి ఉందని భారీవర్షాలు పడుతుండటంతో గ్రామంల్లో సైడ్ డ్రైనేజీలు పూడిక తీయించాలని పారిశుద్ధ%శీ% కుంటుబడిందని గ్రామంలో కొన్ని రోడ్ల పరిస్థితి నడవలేని దయనీయంగా ఉందని ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ మల్లెల మడుగు గ్రామంలో ఇంటింటి సర్వే చేసి ప్రజా సమస్యలు సెక్రటరీకి దృష్టికి తీసుకుపోవడం జరిగినది ఆ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ తరపున శాఖ కార్యదర్శి దండి రాములు గ్రామ సెక్రెటరీని కోరారు అదేవిధంగా ప్రజా పరిపాలనలో గ్రామపంచా యతీలు అభివృద్ధికి నోచుకోక గ్రామపంచాయతీల కు ఎలక్షన్లు పెట్టకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధులు పంచాయతీకి రావలసినవి ఆగిపోయాయని ప్రజా నాయకులు పల్లెలే



పట్టుకొమ్మలని పగల్బలు పలికే నాయకులు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిం చకుండా పల్లెలు ఎట్లా అభివృద్ధి చెందుతాయని నాయకులు ఓట్లపై ఉన్న శ్రద్ధ గ్రామపంచాయతీ అభివృద్ధిపై లేదని ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కరించే వారు లేరని ఇప్పటికైనా గ్రామ ప్రజలు ప్రజా సమస్యలపై అధికారులను నాయకులను నిలదీసి గ్రామ సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

# షరతులు లేకుండా ఇంటి నిర్మాణం, యువ వికాసం అమలు చేయాలి

**- లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర**

**- జెడ్పి తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్**

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 29 :**
తెలంగాణా ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బీఅర్ఎస్ పట్టణ, మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంట కే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. అరగుంట లో ఇల్లు కడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని, నిర్మాణం స్థలం పెంచి తధానుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వడంతో పాటు, అర్హులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణ బిల్లులను అప్పటి టీఆరెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వంమే



కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇత్తేసీ పొత్తు కూడిన చందంగా కాంగ్రెస్ పాలన ఉందని విమర్శించారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు శిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు శిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూ ల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతని ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణలు అందించాలని వసంత గారూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనిల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాణి సాయి కుమార్ ఉదయ శ్రీ మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా మాజీ ఎంపీటీసీ లు నాగరాజు రాజేందర్ గౌడ్ మాజీ కౌన్సిలర్ శ్రీరాముల సత్య నారాయణ మహేందర్ నాయకులు గంగారం ప్రశాంత్ రావు సోహెల్ శ్రీను గంగాధర్ రామచంద్రం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 29 :**
రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగిరేల ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్ పిలుపునిచ్చారు.నగరంలోని 25వ డివిజన్ గోన రెడ్డి కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన 6,7,8,22,23,24,25,26,28,45,50 డివిజన్లకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నగరంలో గతంలో ఉన్న ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి ఈ 18 నెలల్లో జరుగు తుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ పదవులను పార్టీ కొరకు కష్టపడిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ డివిజన్లో ఎన్ని ఓట్లు వచ్చాయో దాని ప్రకారమే పార్టీలో పదవులు ఉంటాయన్నా రు.పార్టీ బలహీనంగా ఉందని నేతలు ఎవరు చెప్పవద్దని నేతల తీరు వల్లే పార్టీ బలహీన పడిందని అనుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హూందాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం



అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.డివిజన్ లలోఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కారం చేయించడంతోపాటు ప్రజలతో మమేకమై పని చేస్తే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలిచేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో నుడా చైర్మన్ ,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజ రెడ్డి,నాయకులు శేఖర్ గౌడ్ ,రత్నాకర్ ,రాంభూపాల్, రామకృష్ణ, జావిద్ అక్రమ్, రామర్తి గోపి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్,6వ డివిజన్ అధ్యక్షుడు అంతిరెడ్డి విజయపాల్ రెడ్డి ,రేవతి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ఆదుకోలేని మద్దతు ధరలు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 29 :**
కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మద్దతు ధరలను నిర్ణయంచేసి ప్రకటించిందని, ధాన్యం పండించిన అన్నదాతను ఆదుకోలేని,మద్దతు గా నిలబెట్టలేని మద్దతు ధరలు ఉన్నాయని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ భవన్ లో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూమయ్య మాట్లాడుతూ వ్యవసాయంలో పంటల పెట్టుబడి ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్నాయని సంవత్సరానికి 10 నుంచి 12 శాతం పెరుగుతుంటే మద్దతు ధరలు మాత్రం మూడు శాతానికి పెరగడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి, సిఫార్సు చేసినా విధంగా ధాన్యానికి ధరలు పెంచలేదని, కేవలం వరికి క్వింటాలుకి 69 రూపాయలు పెంచి చేతులు దులుపుకున్నార న్నారు. దేశంలో వరి పంట దిగుబడి లో తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని



అలాంటి పంటకు 69 రూపాయలు పెంచడంలో ఔచిత్యం ఏమిటని భూమయ్య అన్నారు. మద్దతు ధర నిర్ణయించడం లో ప్రభుత్వాలు రైతుల పెట్టుబడులను, రైతు శ్రమను,శాస్త్రీయంగా గుర్తించడం లేదని, స్వామినాథం సూచనలు అమలు పరచడం లేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయ రెడ్డి, జిల్లా నాయకులు బి.సాయిలు,గంగాధర్, బి.బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

**జగిత్యాల టౌన్ (మన వెలుగు) మే 29 :**
గత కొన్ని రోజుల కురుస్తున్న అకాల వర్షాలతో జగిత్యాల నియోజకవర్గం లోని బీర్పూర్ మండలంలో కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యాలు పరిశీలించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ...ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు అరిగోషాలు పడుతుంటే అకాల వర్షాలకు దాన్యం తడిసి ముద్దయి కన్నీళ్లు పెట్టుకుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వారిని ఆదుకో కపోవడం దారుణమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏలాంటి ప్రోత్సాహం లేకున్నా రైతులు కష్టపడి పంట పండిస్తే సకాలంలో కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని



డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల ఇంచార్జ్ పాత రమేష్, ఘర్షకుర్తి రమేష్, బండారి రవి, ప్రభాకర్ రెడ్డి, తాటి తిరుపతి ప్రశాంత్, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

# పూరి జగన్నాథ్ మండప నిర్మాణ పనులు ప్రారంభం

**నిజామాబాద్ ప్రతినిధి మన వెలుగు మే 29 :**
నగరంలోని పాత గంజ్ లో గల పూరి జగన్నాథ్ మండప నిర్మాణ పనులను గురువారం నిజామాబాద్



ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి ప్రారంభించారు. ఇస్కాన్ నిజామాబాద్ ద్వారకా నగర్ ఆధ్వర్యంలో జూన్ 20 నుంచి 27 వరకు జరగనున్న 8వ జగన్నాథ రథయాత్ర భాగవత సప్తాహ ఉత్సవాల నేపథ్యంలో ఈపనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ నిజామాబాద్ అధ్యక్షులు శ్రీమాన్ సిద్ధబలరాం దాస్, ఏఎంసీ సెక్రటరీ అపర్ణ, గ్రేడ్ 2 సెక్రటరీ శ్రీధర్,నిజామాబాద్ జిల్లా ప్రముఖులు, ఇస్కాన్ భక్త బృందం

# టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 29:**
ఈ నెల 31న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో నిర్వహించ నున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ వాల్ పోస్టర్‌ను మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్ అలీ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గాడిపెల్లి శేఖర్,గాడిపెల్లి శ్రీనివాస్,భూపతి కాశ య్యా,సతీష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనుసరి సీతక్క (అనసూయ)**
**కిన్నెరసానిలో గిరిజనుల శక్తిని చాటిన శిక్షణ తరగతులు**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ శిక్షణ తరగతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసానిలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సామజిక వర్గానికి చెందిన మంత్రివర్యులు ధనసరి సీతక్క (అనసూయ) ఆదివాసీ శాసనసభ్యులు గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ తరగతుల్లో అశ్వారావుపేట శాసనసభ్యులు గిరిజన నాయకులు జారే ఆదినారాయణ ఆదివాసీ సమాజాన్ని ఉద్దేశించి చేసిన



ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆదివాసీల పట్ల ఆయనకున్న గౌరవం అభిమానం ఆయన మాటల్లో తేటతెల్లమైంది ఆదివాసీ హక్కులు అభివృద్ధి ప్రభుత్వం అందిస్తున్న పథకాల సద్వినియోగంపై ఆయన స్పష్టంగా మాట్లాడారు. ప్రజలలో అవగాహన పెరిగేలా నూతన ఆత్మవిశ్వాసం కలిగేలా ఆయన ప్రసంగం సాగింది
అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ఆరోగ్యం భూమిహక్కులు ఉద్యోగావకాశాలు స్వయం ఉపాధి అవకాశాలను ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా అందిపుచ్చుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతులు ఆదివాసీ నాయకత్వానికి బలాన్నిస్తాయన్నారు. ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ శిక్షణ తరగతులు నాయకులకు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో (జీ సిసి) గిరిజన సహకార సంస్థ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కోట్నం తిరుపతి, గిరిజన ఆశ్ర మ పాఠశాల నారాయణరావుపేట (హెచ్ఎం) కుంజ శ్రీనివాస్, ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుంజ వినోద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో లారీ దగ్ధం

**బొగ్గు లారి**
**ఫ్లై ఓవర్ పై కాలి బూడిద అయిన బొగ్గు ట్రిప్పర్**
**స్వల్ప గాయాలతో డ్రైవర్ సేఫ్**
**జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామ శివారుణ శాంతినగర్ సమీపంలో కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వెళ్తున్న బొగ్గు ట్రిప్పర్ అకస్మాత్తుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై షార్ట్ సర్క్యూట్ అయ్యి క్యాబిన్లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి చాకసెక్యంగా డ్రైవర్ ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతోటి తప్పించుకున్నప్పటికీ వాహనం అగ్నికి



దాహుది అయింది
సంఘటన స్థలంలో స్పందించిన ఆర్ అండ్ బి మరియు రెస్క్యూటివ్ మంటలు ఆర్పాలన ప్రయత్నం చేసినప్పటికీ కొంత దూరంలో టైరు పేరటంతో ఆర్ అండ్ బి మరియు రెస్క్యూటివ్ శాఖకు గాయాలయ్యాయి వారిని ప్రథమ చికిత్స నిమిత్తం ఎర్రగుంట ప్రాథమిక చికిత్స కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది సత్తుపల్లి నుంచి హుటాహుటిన బయలుదేరి వచ్చి మంటలను అదుపులోకి తీసుకుంది, అన్నాపూరెడ్డిపల్లీ పోలీసులు సైతం సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ కు ఎలాంటి అవంతరణీయ అంతరాయాలు జరగకుండా జాగ్రత్తలు వహించారు ఒక్కసారిగా జాతీయ ప్రధాన రహదారిపై లారీలో మంటలు చెలరేగటంతో ప్రయాణికులు స్థానికులు భయాందోళనకు గురయ్యారు, కాలం చెల్లిన వాహనాలు రోడ్లపైన తిరగొద్దని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు
ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు

## దోమ మండల కేంద్రంలో మహిళా సమైక్య సమావేశంలో పాల్గొన్న ఎంఈఓ వెంకట్



దోమ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనసూజా అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ..మండలం లోని అన్ని పాఠశాలలకు, పాఠశాలలు పునఃప్రారంభం జూన్ 12 నాటికి యూనిఫామ్ లు కుట్టి అందించాలని తెలియజేశారు. మండలం లోని నిరక్షరాస్యులను గుర్తించి వారికి వయోజన విద్యా అందించే కృషి చేయాలని, 10వ తరగతి, ఇంటర్ లో ఫెయిల్ అయిన విద్యార్థులను గుర్తించి, వారిని ఓపెన్ స్కూల్,ఓపెన్ ఇంటర్, లో చేర్చే విదంగా వివిధ గ్రామాల మహిళా సమాఖ్య సభ్యులు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామ సమాఖ్య అధ్యక్షులు, సీసీలు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన వరి బస్తాల ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్ కు తరలించాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్**



రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వరి ధాన్యం కొను గోలు చేయాలని అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ అన్నారు. వికారా బాద్ జిల్లా దోమ పరిధిలోని అయినాపూర్ గ్రామంలో గురువారం అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ వరి ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.రైతులతో ముచ్చటించే వరి ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నాను. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వర్షానికి తడిచిపోయిన బస్తాల ధాన్యాన్ని పరిశీలించినట్లు తెలిపారు. కొనుగోలు వేగవంతం చేయాలని నింపిన బస్తాలు వెంటనే లారీల్లో లెక్కించి రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. లారీలు సక్రమంగా కేంద్రాలకు వచ్చేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో గుద్దులాట.! సీటు కొరకు ఘర్షణ పురుషుడిని కాలుతో తన్నిన మహిళ...!






వికారాబాద్ జిల్లా పరిగి ఆర్టీసీ బస్సులో సీట్ల కోసం పురుషులు మహిళలు కొట్టుకున్న ఘటన వికారాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా పరిగి నుండి వయా నస్కల్ మీదుగా వికారాబాద్ వెళ్లే ఆర్టీసి బస్సులో సీట్ల కోసం పురుషులు, మహిళలు కొట్టుకున్నారు.పరిగి నుండి వికారాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణికులు ఎక్కువ ఉండడంతో దొరికిన ఒక్క సీటు కోసం ఒకరినొకరు కొట్టుకున్నారు. పరిగి నుండి వికారాబాద్ వెళ్ళేందుకు బస్సులు తక్కువగా ఉన్నందునా ప్యాసింజర్స్ గుంపులు గుంపులుగా బస్సులలో ఎక్కడంతో సీట్లులేక ఇలాంటి సంఘటనలు నిత్యం ఏదో ఓ చోట జరుగుతూనే ఉన్నాయని తోటి ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గంటల తరబడి నిరీక్షించిన సమయానికి ఒక్క బస్సు కూడా రాదు, వస్తే ఒకటి వెంబడి ఒకటి వస్తాయని ప్రజలు కావున దయచేసి ఈ రూట్లో ఇరు ఆర్టీసీ డిపోల అధికారులు స్పందించి బస్సుల సంఖ్య పెంచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఆర్టీసీ బస్సులో గుద్దులాట.! సీటు కొరకు ఘర్షణ పురుషుడిని చంప చల్లుమనిపించిన మహిళ...!

**ఇదేనా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం అటే..?**
**ఆర్టీసీ బస్సులో పురుషుడిపై మహిళల దౌర్జన్యం**
**తోటి ప్రయాణికులు వదిలేయండి వద్దు అంటున్న వినని మహిళలు**
**సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తోటి ప్రయాణికులు ఆరోపణ**

వికారాబాద్ జిల్లా పరిగి ఆర్టీసీ బస్సులో సీట్ల కోసం పురుషులు మహిళలు కొట్టుకున్న ఘటన వికారాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో చోటు చేసుకుంది.




వికారాబాద్ జిల్లా పరిగి నుండి వయా నస్కల్ మీదుగా వికారాబాద్ వెళ్లే ఆర్టీసి బస్సులో సీట్ల కోసం పురుషులు, మహిళలు కొట్టుకున్నారు.పరిగి నుండి వికారాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణికులు ఎక్కువ ఉండడంతో దొరికిన ఒక్క సీటు కోసం ఒకరినొకరు కొట్టుకున్నారు. పరిగి నుండి వికారాబాద్ వెళ్ళేందుకు బస్సులు తక్కువగా ఉన్నందునా ప్యాసింజర్స్ గుంపులు గుంపులుగా బస్సులలో ఎక్కడంతో సీట్లులేక ఇలాంటి సంఘటనలు నిత్యం ఏదో ఓ చోట జరుగుతూనే ఉన్నాయని తోటి ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గంటల తరబడి నిరీక్షించిన సమయానికి ఒక్క బస్సు కూడా రాదు, వస్తే ఒకటి వెంబడి ఒకటి వస్తాయని ప్రజలు కావున దయచేసి ఈ రూట్లో ఇరు ఆర్టీసీ డిపోల అధికారులు స్పందించి బస్సుల సంఖ్య పెంచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఈ విద్యా సంవత్సరం నుంచి నవోదయ తరగతులు ప్రారంభం

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 29 :**
నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్, జగిత్యాల జిల్లాలో రెండు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కాగా ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్,నేటి పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని నవోదయ అధికారులు ఆదేశించారు. దీంట్లో భాగంగా విద్యాలయాల శాశ్వత తాత్కాలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయ సమితి, డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ లేఖ రాశారు. నిజామాబాద్ జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి జక్రాన్ పల్లి మండలం కలిగోట్ గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 1063లో, తాత్కాలిక వసతి కొరకు నాగారం శివారు లోని ప్రభుత్వ డైట్ కళాశాల ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని ఎలాంటి వివాదాలు లేని, కలిగోట శివారులోని 30ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై బదలాయింపు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా శాశ్వత మరియు తాత్కాలిక భవనాల్లో, రోడ్లు, నీరు విద్యుత్, టెలికమ్యూనికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకో వాలని లేఖలో ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యా సంస్థ తాత్కాలిక భవనంలో ప్రారంభమయ్యే అందుకు అవసరమైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయం నిజాంసాగర్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. కాగా నవోదయ విద్యా సంస్థ మంజూరు చేయడంతో పాటు ఈ సంవత్సరం నుండి తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవ డంతో పాటు తాత్కాలిక, భవన మరమ్మత్తుల కొరకు తన యొక్క ఎంపీ, నిధుల ద్వారా 20లక్షలు మంజూరు చేసినం దుకు జిల్లా ప్రజలు ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్ర డీజీపీని కలిసిన పోలీస్ కమిషనర్ సాయిచైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 29 :**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయాన్ని రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య డీజీపీకి పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు.

# శ్రీ చైతన్య సీబీఎస్సీ పాఠశాలను తక్షణమే నిలిపేయాలి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 29 :**
అధికారిక గుర్తింపు లేకుండా విద్యా వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య సీబీఎస్సీ పాఠశాలను తక్షణమే నిలిపేయాలని టీజీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యార్థి పరిషద్ ఆధ్వర్యంలో



అక్రమంగా అడ్మిషన్స్ చేస్తున నిజామాబాద్ శ్రీ చైతన్య సీబీఎస్సీ కరికులం పాఠశాల అడ్మిషన్ ఫాంను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. ఇప్పటివరకు జిల్లా విద్యాధికారి గాని, మండల విద్యాధికారి గాని ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారని తెలిపారు. అనుమతులు లేని స్థితిలో కూడా పాఠశాల నిర్వాహకులు తల్లిదండ్రులకు దురుద్దేశ్యంతో అర్థంలేని హామీలతో అడ్మిషన్ ఫారాలు ఇచ్చి, ఇప్పటివరకు 400కు పైగా అడ్మిషన్లు చేపట్టారని తెలిపారు. ఇది పూర్తిగా విద్యా నియమావళికి విరుద్ధమని అన్నారు. ఈ అక్రమ అడ్మిషన్స్ తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అడ్మిషన్ తీసుకున్న తల్లిదండ్రులకు వెంటనే వారి డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ అంశాన్ని తక్షణమే పరిశీలించి, అనుమ తులు లేని పాఠశాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు లేని పక్షం లో పెద్ద సంఖ్యలో డీఈఓ కార్యాలయం ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ ,జిల్లా కార్యకర్తలు మహేష్,యశ్వంత్,ధర్మేంద్ మహేష్ పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 29 :**
నగరంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కోటగల్లీ లో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో అశోక్ హాజరై మాట్లాడారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని యువతకు ఆయన



పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను అభినందించారు. ప్రతి పాఠశాలలో రక్తదాన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచిం చారు. సుమారుగా 40 మంది రక్తదానం చేశారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల విద్యశాఖ అధికారి సాయిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు, సభ్యులు తోట రాజశేఖర్, రవి స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్మేందర్,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లు కోసం పవన్ తపన

## ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్



అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు. పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్రబృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

# గద్దర్ అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
- ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
- ఉత్తమ నటిగా నివేదా థామస్
- ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
- అవార్డుల వివరాలు ప్రకటించి

జయసుధ, దిల్‌రాజ్






















**హైదరాబాద్,మే29:**
గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ-.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు-అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ-చైర్మన్ జయసుధ ప్రకటించారు.

దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014-23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.
గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా ఉన్నాయి.

**ఉత్తమ చిత్రం - కల్కి**
**ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్**
**ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్**
**ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2)**
**ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు)**
**ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి)**
**ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)**
**ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)**
**ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)**
**ఉత్తమ సంగీత దర్శకుడు - భీమ్స్ (రజాకార్)**
**ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు**
**ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)**
**ఉత్తమ గాయకుడు - సిద్ద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకో)**
**ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2)**
**ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవ)**
**స్పెషల్ జ్యూరీ అవార్డు - దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్)**
**స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల (పొట్టేల్)**
**బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ - యధువంశీ (కమిటీ-కుర్రాళ్లు)**
**2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు**
**బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్**
**నేషనల్ ఇంటెగ్రిటీ- సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ- కుర్రాళ్లు**

# మహేశ్ ఖలేజా నేడు రీ రిలీజ్

## నష్టాలను పూడ్చుకుంటామన్న నిర్మాత కళ్యాణ్




మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నమోదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఖలేజా రీ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల మూవీ నిర్మాతల్లో ఒకరైన సీ కల్యాణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టంట వైరల్ అవుతున్నాయి. 2010లో సినిమా ఒరిజినల్ రిలీజ్ గురించి ఆయన మాట్లాడుతూ.. బాక్సాఫీస్ వద్ద మహేశ్ బాబు అభిమానులే స్వయంగా సినిమాను చంపేశారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహేశ్ బాబు అభిమానులు ప్రత్యేక అంచనాలతో థియేటర్లకు వచ్చారు. అయితే సినిమా చూసిన తర్వాత అంచనాలు అందుకోలేకపోవడంతో నిరాశే మిగిలిందంటూ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో చాలా మంది అభిమానులు వ్యక్తిగతంగా విమర్శించారు. కానీ ఇప్పుడు మాత్రం ఆ అభిమానులే బిగ్ స్క్రీన్‌పై మరోసారి సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నారు. బహుశా ఖలేజా బాకీ బడ్డది కేవలం 15 ఏండ్ల తర్వాతే తిరిగి చెల్లించాలని రాసి పెట్టుందేమోనన్నారు సీ కల్యాణ్. గతంలో మిస్సయిన గుర్తింపు రీ రిలీజ్ అయిన తర్వాత అయినా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో అనుష్కా శెట్టి, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, అలీ, సునిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# హోంబలే ఫలిమ్స్‌తో హృత్రిక్ రోషన్ జోడీ

## అధికారికంగా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ

కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది.
ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కలయికపై సినీ వర్గాలతో పాటు- ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. హోంబాలే ఫిలిమ్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. అతడిని గ్రీక్ గాడ్ అని పిలుస్తారు. అతను హృదయాలను పరిపాలించాడు, పరిమితులను బద్దలు కొట్టాడు. నిజంగానే ఆయన ఒక అద్భుతం! హృతిక్ రోషన్‌ను హోంబాలే కుటుంబానికి స్వాగతించడానికి మేము గర్విస్తున్నాము. ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ కలయిక, ధైర్యం, గొప్పదనం, కీర్తి కథను విప్పబోతోంది. ఇంటెన్సిటీ ఊహలను కలిసే చోట, బిగ్ బ్యాంగ్ ప్రారంభమవుతుందని ఆసక్తికరమైన క్యాప్షన్‌ను పోస్ట్ చేసింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హోంబాలే ఫిలిమ్స్ ఎల్లప్పుడూ ప్రత్యేకమైన కథలకు నిలయమని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించడానికి తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. ప్రస్తుతానికి, ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలు వెల్లడి కాలేదు. దర్శకుడు, ఇతర నటీ-నటు-లు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాణ సంస్థ ఇంకా ప్రకటించలేదు. అయితే, ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది. ఈ కొత్త ప్రాజెక్ట్ భారతీయ సినిమా పరిశ్రమలో కొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# రామాయణం యాక్షన్ సీన్స్

## హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ ఎంటర్




భారతీయ సినీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఇతిహాసిక చిత్రం 'రామాయణం' . ప్రముఖ నటుడు, నిర్మాత రాకింగ్ స్టార్ యశ్ ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, రాముడిగా రణబీర్ సింగ్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపుదిద్దుకుంటోంది. యశ్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యశ్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. తాజాగా మేకర్స్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిత్రీకరణ ఫోటోలను విడుదల చేశారు. ఈ చిత్రాన్ని నితేష్ తివారీ డైరెక్ట్ చేస్తుండగా, నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ నిర్మిస్తున్నాడు. ఈ సినిమా మొదటి భాగం వచ్చే యేడాది దీపావళికి విడుదల కానుంది. రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేస్తారు.